# మాజీ మంత్రి విడదల రజనీకి పోలీసు నోటీసులు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 19:**

చిలకలూరిపేట : మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గత నెల లో సత్తెనపల్లి నియోజకవర్గంలోని రెంటపాళ్ల పర్యటనకు వచ్చినపుడు భారీ జనసమీకరణ చేశారని అయితే, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి జనసమీకరణ చేశారని ఆరోపణలతో మాజీ మంత్రి విడుదల రజనీ పై ఇప్పటికే కేసు నమోదు అయ్యింది. ఈ కేసుకు సంబంధించి తాజాగా విడదల రజనీ కి సత్తెనపల్లి పోలీసులు శనివారం నోటీసులు జారీ చేశారు. ఆదివారం (ఈనెల 20న) విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 19:**

"స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర" కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో కలిగే నష్టాన్ని వివరిస్తూ అవగాహన ర్యాలీని శనివారం స్థానిక బాపట్ల పట్టణంలో నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం ప్రాణాంతకం, భావితరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకుందాం, ప్రకృతిని ప్రేమిద్దాం- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ విద్యార్థులు పెద్దపెట్టున నినదించారు. ర్యాలీలో 2000 మంది విద్యార్థులు6 పాల్గొన్నారు. ముందుగా చెత్త డంపింగ్ యార్డు వద్దకు చేరుకున్న వేలాదిమంది విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై కలెక్టర్ స్వయంగా అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్ధాలతో పర్యావరణానికి కలిగే నష్టాన్ని వివరించారు. ఈ తరం ప్రజలు చేస్తున్న పొరపాట్లు రాబోయే తరాలకు నష్టాన్ని కలిగించరాదన్నారు. చెత్తతో భూమి, వాయువు, జలాలు కాలుష్యం గాకుండా ప్రజలు, పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. నేటి విద్యార్థులు చైతన్యంతో భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని కోరారు. భూమిలో కుళ్ళిపోయే వ్యర్ధాలు ఒక బుట్టలో, ప్లాస్టిక్ వ్యర్ధాలను వేరొక బుట్టలో వేసేలా మీ ఇంటి నుంచి వ్యర్థాలను విభజించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు కలసి పారిశుద్ధ్య కార్మికులను పుష్పమాలతో సత్కరించారు. క్యాన్సర్ వ్యాధికి కారణమయ్యే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తి, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా నిషేధించామని జిల్లా కలెక్టర్ వెంకట మురళి ప్రకటించారు. ప్రమాదకరంగా మారుతున్న ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వెళు న్నామన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆదేశాలను





పక్కాగా అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు మార్గనిర్దేశం చేశామన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అత్యంత ప్రమాదకరమైనదనే విషయం ప్రజలు గుర్తించాలన్నారు. పశువులు, మత్స్య సంపద మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్ధాలను 70 శాతం జిందాల్ కు తరలించామన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమంపై దృష్టి సారించామన్నారు. దశాబ్దాలుగా ప్లాస్టిక్ కవర్లు, సంచులు వినియోగించే అలవాటును ప్రజలు మార్చుకోవాలన్నారు. భావితరాల కోసం నేటి యువత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రకృతికి ఎలాంటి హానిలేని శ్రేయస్కరమైన గుడ్డ సంచులు, స్టీల్, కాగితపు గ్లాసులనే వాడాలన్నారు. ప్రకృతిని ప్రేమించే వారిగా నేటి విద్యార్థులు ఎదగాలని ఆయన సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రజలు పూర్తిగా నిలిపి వేయాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు బాపట్ల జిల్లాలో విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణలో జిల్లా కలెక్టర్ బాగా పనిచేస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాలు మరింత విస్తృతం కావాలన్నారు. ప్రజలు సుభిక్షంగా జీవించడానికి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే అనర్థాలను ప్రజలు గుర్తించి, నిలిపివేయాలన్నారు. ప్రజల్లో చైతన్యం రావాలని ఆయన కోరారు. రానున్న తరాల కొరకు పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ప్రభుత్వం రూపొందించిన చట్టాలను ఎవరు ఉల్లంఘించారాదన్నారు. ప్రమాదాల నుంచి తప్పించుకోవడానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు. సమాజమే దేవాలయంగా భావిం చాలాన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తి, అమ్మకాలు, వినియోగం వద్దు బ్రో అంటూ విద్యార్థులకు సూచించారు. కుళ్లిపోయే స్వభావం ఉన్న వాటిని, లేని వాటిని ఇంటి వద్ద నుంచి వేరు చేయాలని బుడ చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు తెలిపారు. ప్లాస్టిక్ పదార్థాలకు కుళ్లిపోయే స్వభావం లేనందున నష్టం అపారంగా ఉందన్నారు. నాగరికత మనిషి మనుగడకు ప్రమాదంగా మారిందన్నారు. వాటిని గుర్తించి, సమాజాన్ని కాపాడుకునేలా జాగ్రత్తగా మెలగాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే పర్యావరణాన్ని






పరిరక్షించుకోగలమని జిల్లా రెవిన్యూ అధికారి, పురపాలక సంఘం ప్రత్యేక అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. మనం నివాసం నివసించే చుట్టూ పక్కల ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మానవ మనుగడకు పెనుభూతంగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఆర్డీవో గ్లోరియా, సిపిఓ షాలేమ్ రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర పనితీరులో పేట మున్సిపాలిటీకి 15వ ర్యాంకు

**ప్రజల సహకారంతోనే స్వచ్ఛ చిలకలూరిపేట సాధ్యమవుతుంది : ప్రత్తిపాటి.**

**కాలువలు, రోడ్లు ఆక్రమించిన వారు తక్షణమే ఆక్రమణలు తొలగించాలి : ప్రత్తిపాటి.**

**ప్రజలు.. వాహనదారుల ఇబ్బందులు దృష్ట్యానే రోడ్ల విస్తరణ చేపడుతున్నాం : ప్రత్తిపాటి.**






**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 19:**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరి సహకారంతో రాష్ట్రంలోని 100కు పైగా మున్సిపాలిటీల్లో చిలకలూరిపేట మున్సిపాలిటీ స్వచ్ఛాంధ్ర ర్యాంకుల్లో 15వ స్థానంలో నిలిచిందని, అందుకు కారణమైన అధికారులు.. సిబ్బంది.. కౌన్సిలర్లను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కూటమిప్రభుత్వ సంకల్పం.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పిలుపుతో శనివారం పట్టణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. చెత్తసేకరణ నిమిత్తం రూ.4లక్షలతో కొనుగోలు చేసిన తోపుడుబండ్లు, డస్ట్ బిన్లను మున్సిపల్ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ విభాగంలో బాగా పనిచేసిన కార్మికులను ప్రత్తిపాటి అభినందనలు తెలిపి సత్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన ప్రత్తిపాటి.... కార్యక్రమంలో భాగంగా ప్రజలతో కలిసి స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ పట్టణంలోని మద్దిమల్లయ్య వీధి నుంచి మెయిన్ బజార్.. మెడికల్ బజార్ మీదుగా కళామందిర్ కూడలివరకు సాగింది.




**ప్రజల సహకారంతోనే స్వచ్ఛత – శుభ్రతలో అగ్రస్థానంలో నిలుస్తాం..**

ప్రభుత్వ నిర్ణయాలు.. విధానాలకు తోడు ప్రజలు సహకరిస్తేనే చిలకలూరిపేట పట్టణం స్వచ్ఛత : శుభ్రతలో అగ్రస్థానంలో ఉంటుందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే ముఖ్యమంత్రి అనుకున్న స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర సాకారమవుతుందన్నారు. పట్టణంలో సేకరించే చెత్తను నిత్యం వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్లకు తరలిస్తున్నారని, డంపింగ్ యార్డ్ లను కూడా సుందరీకరించే పనులు చురుగ్గా జరుగుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు.

**కాలువలు, రోడ్లపై ఉన్న దుకాణాలు.. బండ్లను వెనక్కు పెట్టుకోండి..**

పట్టణంలోని ఆక్రమణల్ని తొలగించి, రోడ్ల విస్తరణ చేపట్టనున్నామని, వీధి వ్యాపారులు... దుకాణదారులు ఎవరూ రోడ్లను ఆక్రమించవద్దని, ఇప్పటికే కాలువలు దాటి ముందుకు వ్యాపారాలు పెట్టుకున్నవారు స్వచ్ఛందంగా వెనక్కు పెట్టుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కాలువలపై ఆక్రమణలు పెరగడంతో మురుగునీటి సరఫరాకు కూడా అడ్డంకులు ఏర్పడుతున్నాయన్నారు. దుకాణదారులు.. చిరువ్యాపారులు ప్రజల కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సహకరించాలన్నారు. అప్పుడే రోడ్ల విస్తరణ జరిగి.. ప్రజలకు, ముఖ్యంగా వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. స్వచ్ఛాంధ్ర ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, వైస్ చైర్మన్ గోల్డ్ శ్రీను, టీడీపీ నాయకులు పఠాన్ సమాధ్ ఖాన్, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, మద్దిబోయిన శివ, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు నుంచి పురస్కారం అందుకున్న సీఐ

**ఉత్తమ సేవలకు, ఆన్‌లైన్ సేవలు ప్రజల చేరువ చేసినందుకు**

**జిల్లా స్థాయిలో అర్బన్ సీఐ పి రమేష్‌కు దక్కిన పురస్కారం**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 19:**

చిలకలూరిపేట : ఉన్నతాధికారి నుంచి చిన్న పాటి ప్రసంశ. ఆవార్డు పనిచేసే అధికారులకు బాధ్యతను పెంచుతాయి. అధికారి లభించే పురస్కారం అధికారులు పనితీరుకు నిదర్శనంగా నిలుస్తాయి. ప్రజసేవలో నిబద్ధతతో పనిచేస్తే తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందనడానికి చిలకలూరిపేట అర్బన్ సీఐ పి రమేష్ నిదర్శనంగా నిలుస్తున్నారు. ఇప్పటికే పలు సందర్భాలలో ఉత్తమ పోలీసు అధికారిగా అవార్డులు పొందిన అర్బన్ సీఐ శనివారం మరోసారి అరుదైన ఘనతను స్వంతం చేసుకొన్నారు.



**పారదర్శక సేవలకు దక్కిన పురస్కారం...**

గత ఆరు నెలల నేర గణాంకాలపై సమగ్ర సమీక్ష, కేసుల దర్యాప్తు పురోగతి, ప్రజల ఫిర్యాదుల పరిష్కార అంశాలపై జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం చర్చ జరిగింది. గత ఆరు నెలల కాలంలో కేసుల దర్యాప్తు, సమాచార వ్యవస్థ బలోపేతం, అవగాహన కార్యక్రమాలు, బందోబస్తు విధుల నిర్వహణలో ఉత్తమంగా సేవలందించిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ చేతుల మీదుగా మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా పరిధిలో క్రైమ్ మరియు క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ అండ్ సిస్టమ్స్ (సి సి టి ఎన్ ఎస్)లో చిలకలూరిపేట అర్బన్ సీఐ ప్రధమ స్థానంలో నిలిచారు. ఈ విధానాన్ని భారత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా ఒకే డేటాబేస్ ద్వారా నేరాలు, నేరస్థుల సమాచారం ట్రాక్ చేయడం. పోలీస్ స్టేషన్లను డిజిటలైజ్ చేయడం. ప్రజలకు అవసరమైన ఆన్‌లైన్ సేవలు (ఎఫ్ఐఆర్ స్టేటస్, వేరిఫికేషన్ లు మొదలైనవి) అందించడం జరుగుతుంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన కేసుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయడం, ఎఫ్ఐఆర్‌లు, ఛార్జ్‌షీట్లు, కేసు పురోగతిని అప్డేట్ చేయడం.పాస్‌పోర్ట్ వెరిఫికేషన్, నో అబ్జెక్షన్ సర్టిఫికేట్లు ( మొదలైన వాటిని ఆన్లైన్‌లో అప్డేట్ చేయడం వంటి పనుల్లో నిర్దేశించిన సమయంలోనే పూర్తి చేయడంతో అర్బన్ సీఐ పి రమేష్, కంప్యూటర్ ఆపరేటర్లు బాలస్వామి, సుబ్బారావు లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. అధికారులు నిర్ధేశించిన సేవలను ఆన్‌లైన్ చేసి, పారదర్శకంగా సేవలను ప్రజలకు అందుబాటులో తేవడంలో అర్బన్ సీఐ సఫలీకృతులయ్యారు.

**గతంలోనూ పలు పురస్కారాలు...**

గతంలో జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లను ప్రాతిపదికగా తీసుకొని చేసిన ఎంపికలో రిసెప్షన్ నుంచి కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ వరకు బాధ్యతాయుతంగా పనిచేసిన విధానాన్ని పరిశీలించి ఎస్పీ ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా ప్రకటించారు. దీంతో పాటు కేసుల పురోగతిలోనూ ముందంజలో ఉండటంతో అర్బన్ సీఐ పురస్కారాన్ని అందుకున్నారు. వ్యక్తిగత విభాగంలోనూ ఆయన పనితీరు, సామర్థం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని పి. రమేష్ బెస్ట్ సీఐ ఆవార్డు కూడా సొంతం చేసుకోసుకున్నారు. దీంతో పాటు జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా కూడా అర్బన్ సీఐ ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం విశేషం. చేసే పనిపట్ల నిబద్దత, ప్రజలకు సేవా చేయాలన్న సంకల్పం ఉన్న వారు ఎవరైనా ఉన్నత స్థానానికి చేరుకుంటారనటానికి అర్బన్ సీఐ నిదర్శనంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు సిబ్బంది, పట్టణ ప్రముఖులు ఈ సందర్భంగా అర్బన్ సీఐ పి రమేష్‌ను అభినందించారు.

# ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు

**నిబంధనలన్నీ తప్పనిసరిగా పాటించాలి**

**అధికారులతో సహకరించాలని,**

**లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటాం**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 19:**

జిల్లా రవాణా శాఖాధికారి జి. సంజీవ్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం, స్థానిక కార్యాలయంలో ఆటో రిక్షా డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ డి.చెన్నకేశవులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మోటారు వాహన తనిఖీ అధికారి ఎన్. గోపాల్ ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని, వెనుక డోర్లు తెరిచి ఉంచడం, డ్రైవర్‌కు ఇరుపక్కలా ప్రయాణికులను కూర్చోబెట్టుకోవడం నిషిద్ధమని ఆయన స్పష్టం చేశారు. అధిక శబ్దంతో కూడిన టేప్ రికార్డర్‌లను వాడి శబ్ద కాలుష్యం చేయకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని సూచించారు. ప్రయాణికులతో అసభ్యంగా ప్రవర్తించకుండా మర్యాదగా ఉండాలని, తనిఖీ అధికారులు అడిగినప్పుడు చూపించేందుకు వీలుగా వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని గోపాల్ డ్రైవర్లకు తెలియజేశారు.ఈ నిబంధనలన్నీ తప్పనిసరిగా పాటించి తనిఖీ అధికారులతో సహకరించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## కోర్టు భవనాల నిర్మాణానికి స్థలం కేటాయింపులో ప్రత్తిపాటి ప్రత్యేక శ్రద్ధ చూపారు : బార్ అసోసియేషన్

**ఎప్పటినుంచో అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతగా ప్రత్తిపాటిని సన్మానించిన బార్ అసోసియేషన్ సభ్యులు**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 19:**

చిలకలూరిపేట: కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న స్థల సేకరణ సమస్యను మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పరిష్కరించారని, కోర్టు భవనం నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయించారని స్థానిక బార్ అసోసియేషన్ కార్యవర్గం తెలిపింది. శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటిని ఆయన నివాసంలో కలిసిన అసోసియేషన్ సభ్యులు.. ఆయన్ని సన్మానించి, తమ కృతజ్ఞతలు తెలియచేశారు. స్థానిక కోర్టు భవనం నిర్మాణానికి సరైన స్థలంకావాలని తాము కోరిన వెంటనే ప్రత్తిపాటి స్పందించారని, వెంటనే అధికారులకు ఆదేశాలిచ్చారని సభ్యులు తెలిపారు. ఒకానొక సందర్భంలో ఆయనే స్వయంగా అధికారులతో కలిసి కొన్ని స్థలాలు పరిశీలించి, తమను కూడా చూడాలని చెప్పారన్నారు. ఎట్టకేలకు నరసరావుపేట రోడ్డులోని గంగమ్మ తల్లి దేవస్థానం పక్కన, సర్వేనెంబర్ 186లో గల 41 సెంట్ల ప్రభుత్వభూమిని కోర్టు భవనాల సముదాయ నిర్మాణానికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని అసోసియేషన్ సభ్యులుహర్షంవ్యక్తంచేశారు.ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలియచేసినవారిలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కార్యదర్శులు, సభ్యులు ఉన్నారు.

## చీరాల పోలీసు అధికారుల ఆధ్వర్యంలో విద్యార్థులచే మత్తు పదార్థాలు, ప్లాస్టిక్ నివారణపై ప్రతిజ్ఞ

**చీరాల,పెన్ పవర్ ,జులై 19**

చీరాల సబ్ డివిజనల్ పోలీస్ అధికారి మొహమ్మద్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో చీరాల ఒకటవ పట్టణ సిఐ సూరేపల్లి సుబ్బారావు నేతృత్వంలో స్వర్ణాంధ్ర- స్వచాంధ్ర మాదక ద్రవ్యాలపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో విజ్ఞానాభారతి,గౌతమి కళాశాలల విద్యార్థులు,ఒకటవ పట్టణ ఎస్.ఐ.లు,సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మొహమ్మద్ మొయినుద్దీన్,సీఐ సూరేపల్లి సుబ్బారావులు మాట్లాడుతూ, దేశంలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువైపోతుంది.దీని వలన పర్యావరణం దెబ్బతింటుంది.ఎన్ని సంవత్సరాలు అయినా ఇది భూమిలో కరగదు.వీటికన్నా కాగితంతో,వస్త్రాలతో కూడిన సంచులు వాడండి.ప్లాస్టిక్ సంచులు విక్రయించిన వారిపై కేసులు పెడతాం. అదేవిధంగా ఇటీవల కాలంలో మాదకద్రవ్యాల వాడకం ఎక్కువైంది.ముఖ్యంగా విద్యార్థులు వీటికి బానిసలుగా మారుతున్నారు.ఒకరు వాడుతూ కొంతమందిని ఒక బృందంగా చేసుకుని అందరికీ అలవాటు చేస్తున్నారు.వారిపైనా కేసులు పెడతాం.తద్వారా వారికి ఏ ప్రభుత్వ ఉద్యోగం కూడా రాదు అని తెలిపారు. అనంతరం విద్యార్థులతో గడియారస్థంభం సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి మత్తు పదార్థాలు,ప్లాస్టిక్ వాడమని ప్రతిఘ్న చేయించారు.




# ప్లాస్టిక్ వినియోగం నిషేదం -కమిషనర్ పులి శ్రీనివాసులు,

**పెన్ పవర్, గుంటూరు, జులై.19.**

స్వచ్ఛ గుంటూరులో భాగంగా నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేధానికి కఠిన చర్యలు తీసుకుంటామని మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని ఎన్టీఆర్ మునిసిపల్ స్టేడియం నుండి లాడ్జి సెంటర్ వరకు ర్యాలీ, మానవహారం, స్వచ్ఛ ప్రతిజ్ఞ, స్టేడియంలో క్లాత్ వెండింగ్ మెషిన్ ప్రారంభ కార్యక్రమాల్లో మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) సుధేష్ణ సేన్, పశిమ్చ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవి, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల విచ్చలవిడి వినియోగం వలన డ్రైన్లలో అడ్డుపడి మురుగుపారుదలకు ఆటంకం ఏర్పడి ప్రజారోగ్యానికి భంగం కల్గుతుందన్నారు. ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను అందించే వెండింగ్ మెషిన్లను గాంధీ పార్క్, ఎన్టీఆర్ స్టేడియంల దగ్గర ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు కూడా స్వచ్ఛత, ప్లాస్టిక్ కవర్ల వినియోగం వలన కలిగే ప్రమాదాలపై అవగాహన చర్యలు చేపడతామన్నారు. రానున్న రోజుల్లో సుందర గుంటూరుని ప్రజలు చూడబోతున్నారన్నారు.

కమిషనర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో 23 సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ ల్లో గుంటూరు నగరం స్థానం దక్కించుకోవడం ద్వారా నగరంలో స్వచ్ఛత పై మరింత భాధ్యత పెరిగిందన్నారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఈ వారం ఇచ్చిన నినాదం ప్లాస్టిక్ వినియోగం నిషేదం అని, అందుకు తగిన విధంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలు చేస్తున్న కృషిని స్పూర్తిగా తీసుకొని నగరంలో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నగర సుందరీకరణ, స్వచ్ఛత సాధన ద్వారా నగర ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తామని తెలిపారు. స్వచ్ఛ



సర్వేక్షణ్ లో జాతీయ స్థాయి గుర్తింపు రావడంలో కృషి చేసిన వారికి ఈ నెల 21న వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసే సభలో స్వచ్ఛ అఛీవర్స్ పేరుతొ పురస్కారాలు అందిస్తామని తెలిపారు. అలాగే నగరంలో వార్డ్ సచివాలయాల వారీగా నోడల్ అధికారుల ఆధ్వర్యంలో సచివాలయ కార్యదర్శులు ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టారన్నారు.

డిఆర్ఎం మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వచ్ఛాంధ్ర సాధనలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేదం కీలకమన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం ప్రజారోగ్యానికి ప్రమాదమని, ప్లాస్టిక్ నిషేదానికి ముందు వాటికి ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను అందించే వెండింగ్ మెషిన్లను జిఎంసి అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని, ఆ స్పూర్తితో గుంటూరు డివిజన్ పరిధిలోని రైల్వే స్టేషన్లలో కూడా స్వచ్ఛతకు రైల్వే శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు.

శాసన సభ్యులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా, పర్యావరణ హిత వస్తువుల వినియోగానికి ప్రజలు ముందుకు




రావాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్న జిఎంసి అందుబాటులోకి తెచ్చిన క్లాత్ వెండింగ్ మెషిన్లను నగర ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగరంలో హరిత వాతావరణం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా స్వచ్ఛాంద్ర %--% స్వర్ణాంధ్ర సాధించుకోవచ్చని తెలిపారు.

కార్యక్రమంలో తొలుత ఎన్టీఆర్ స్టేడియంలో పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి జిఎంసి ఏర్పాటు చేసిన రూ.20కే క్లాత్ బ్యాగ్ ఇచ్చే వెండింగ్ మెషిన్ ని, అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం లాడ్జి సెంటర్ లో మానవహారం చేపట్టి, స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి, ప్రజలకు ఐటిసి, మానవత సంస్థలు సహకారంతో గుడ్డ సంచులను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఏడిఆర్ఎం రమేష్ కుమార్, సీనియర్ డిపిఓ షహబాజ్, జిల్లావైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మీ, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# పెడన శ్రీ వాసవి క్షేత్రంలో భక్తులకు శాకంబరీగా దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత !

**ఆదివారం నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయండి డా. కొల్లూరి !**





**మచిలీపట్నం (పెన్ పవర్ ) జులై 19:**

పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు అన్ని రకముల కూరగాయల అలంకారములో శాకంబరీగా దర్శనమిచ్చిన ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత. ఈ సందర్భంగా శ్రీ వాసవి క్షేత్రం ఆలయ అర్చకులు కోట సతీష్ శర్మ శ్రీ వాసవి మాతకు అన్ని రకముల కూరగాయలతో వైభవపేతంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన కార్యవర్గ సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో లలిత పారాయణ చదివారు. పెడన పట్టణ పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్నారు. పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ శ్రీ వాసవి మాతకు శాకంబరీ అలంకారం ముగింపు సందర్భంగా ఆదివారం పట్టణ శ్రీ వాసవి ప్రార్ధన మందిరం (కళ్యాణ మండపం) నందు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమానికి పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి ముఖ్య సలహాదారులు మామిడి వెంకట వరప్రసాదరావు ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు కార్యదర్శి జవాజి నాగు కార్యవర్గ సభ్యులు భోదినపల్లి శ్యాంప్రసాద్ తాడేపల్లి రామకృష్ణ జల్లూరి సత్యనారాయణ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద అధ్యక్షురాలు తమ్మన లక్ష్మి తాయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కోశాధికారి పొన్నూరు అపర్ణ కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ కోశాధికారి తమ్మన అన్నపూర్ణ కార్యవర్గ సభ్యులు జల్లూరి శిరీష తమ్మన పుష్పవల్లి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి..

**అమూల్యమైన సేవలను అందించిన స్వచ్ఛతా కార్మికులను సన్మానం.**



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 19**

పల్నాడు జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సంయుక్తంగా పిలుపునిచ్చారు. శనివారం నరసరావుపేట లోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన పై ర్యాలీని కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మానవాళి మనుగడకు ప్లాస్టిక్ ను నిర్మూలించడం ఎంతో ముఖ్యం అన్నారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడడం ఆపి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదరవాడ అరవింద బాబు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ షాపింగ్ కు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్ల బదులు జూట్ బ్యాగ్ లను వాడాలన్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు మొదలు పెద్ద పెద్ద షాపులు, సూపర్ మార్కెట్లు మొదలైన వ్యాపారులు ప్లాస్టిక్ కు బదులు జూట్ బ్యాగులు, క్లోత్ బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన – జూట్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ప్లాస్టిక్ నిర్మూలన – జూట్ బ్యాగుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన ప్రత్యామ్నాయాల వినియోగం పై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని విద్యార్థులు, ప్రజలతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన ప్రత్యామ్నాయాల వినియోగం" పై అవగాహన కల్పించే దిశగా ఏర్పటు చేసిన స్టాల్స్ ని పరిశీలించారు. తదుపరి స్వచ్ఛతా కార్మికులకు సన్మానం నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతకై అమూల్యమైన సేవలను అందిస్తున్న స్వచ్ఛతా కార్మికులును జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు భద్రత అవసరం



**భట్టిప్రోలు, ఎన్ పవర్ జూలై, 19**

మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ,వారి రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన'శక్తి యాప్'గురించి అవగాహన కల్పించే దిశగా స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లోకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా,బాపట్ల జిల్లా ఎస్పీ.తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు రేపల్లె సబ్ డివిజన్ శక్తి టీమ్ ఇంచార్జి అయిన నగరం ఎస్ఐ భార్గవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి,పాఠశాల బాలికలకు 'శక్తి యాప్' యొక్క ప్రాముఖ్యత, దానిని ఎలా ఉపయోగించాలి అనే విషయాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.ఎస్ఐ భార్గవ్ ప్రస్తుత సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావించారు. ఆపదలో ఉన్నప్పుడు భయపడకుండా, ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో వివరించారు.ఈ సందర్భంలో 'శక్తి యాప్' ఒక రక్షణ కవచంలా ఎలా పనిచేస్తుందో స్పష్టంగా వివరించారు.ఎస్ఐ భార్గవ్ మాట్లాడుతూ,'శక్తి యాప్' ద్వారా బాలికలు ఏదైనా ప్రమాదంలో ఉన్నప్పుడు కేవలం ఒక బటన్ నొక్కడం ద్వారా తక్షణమే పోలీసు సహాయం పొందవచ్చని తెలిపారు.ఈ యాప్ వినియోగదారుల యొక్క జిపిఎస్ స్థానాన్ని గుర్తించి,సమీపంలోని పోలీసు స్టేషన్‌కు సమాచారం పంపుతుందని వివరించారు. లైంగిక వేధింపులు, బెదిరింపులు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే ఈ యాప్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వవచ్చని,ఎలాంటి భయం లేకుండా ఫిర్యాదు చేయవచ్చని భార్గవ్ స్పష్టం చేశారు.బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. యాప్‌లో ముందుగా నమోదు చేసుకున్న నంబర్‌లకు అత్యవసర సందేశం వెళుతుందని, తద్వారా వారు కూడా అప్రమత్తం అయ్యే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రతి విద్యార్థిని'శక్తి యాప్'ను తమ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని,దానిని ఎలా ఉపయోగించాలో నేర్చుకోవాలని భార్గవ్ సూచించారు. స్నేహితురాళ్లకు, కుటుంబ సభ్యులకు కూడా దీని గురించి వివరించి,అవగాహన పెంచాలని కోరారు. పాఠశాల కరెస్పాండెంట్ ఎం.పి.వెంకట రావు, ప్రిన్సిపాల్ ఫణి పార్ధ సారధి మాట్లాడుతూ, మహిళా భద్రతకు సంబంధించి ఎస్ఐ భార్గవ్ అందించిన ఈ అవగాహన కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అన్నారు.

# హైవెండ్ స్కూల్ లో ఘనంగా రంగుల దినోత్సవ వేడుకలు.



పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 19:

హైవెండ్ ప్రైమరీ%ఇ% హై స్కూల్ లో శనివారం ఘనంగా రంగుల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో చిన్నారులు, ఉపాధ్యాయులు వివిధ రంగుల ఆకృతులను తయారు చేసి తరగతి గదులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమం చూపరులను ఎంతో ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెదమల్లు ఉదయ్ చంద్రరావు మేనేజింగ్ డైరెక్టర్ సాయి మహేంద్ర బాబు డైరెక్టర్ చాందిని ఉపాధ్యాయులు ఫరీదా, రజియా, అనూష, బ్యూలా, జరీనా,వినీత షబీనా,ద్వారక, రమణ తదితర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధంపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి

## జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి





**పెన్ పవర్, గుంటూరు, జులై.19**

విజన్ 2047 నాటికి స్వర్ణాంధ్ర సాకారం కావాలంటే ముందుగా రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా తీర్చిదిద్దాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. రాష్ట్రాన్ని చెత్త రహితంగా జరిగే యజ్ఞంలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని అయన పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం 70, 71, 72 సచివాలయాల పరిధిలో ప్లాస్టిక్ వినియోగం దుష్ఫలితాలపై కూటమి నేతలు , సచివాలయ



సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం ఎంతటి ప్రమాదకరమో వివరించారు. ప్రజల ఆరోగ్యాన్ని , పర్యావరణాన్ని మైక్రో ప్లాస్టిక్ ఎలా కబళిస్తుందో తెలియచేసారు. ఒకప్పుడు చెత్తలోనో , నీటిలోనో కనిపించే వ్యర్ధాలు ఇప్పుడు గాలి , నీరు , మట్టి , వాతావరణం రూపంలో జీవజాతుల శరీరంలోకి చేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యకర సమాజాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ప్లాస్టిక్ కి బదులు ప్రత్యామ్నాయం వస్తువులు వాడాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై అధికారులు కఠినంగా వ్యవహారించాలని ఆళ్ళ హరి కోరారు. అనంతరం స్వచ్ఛాంధ్ర సాధనకు మేము సైతం అంటూ ప్రజలు , అధికారులు , వ్యాపారులు స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేసారు. ప్రజలకు జూట్ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గేదెల నాగ రంగమణి , డివిజన్ టీడీపీ నాయకులు చింతకాయల సాయి , బియ్యం శ్రీను , లుంగీ నరసింహారావు , సుభాని , నోడల్ ఆఫీసర్ సతీష్ , సచివాలయం సిబ్బంది శశాంక్ , కళ్యాణి, రాజశేఖర్ ,రమిజ్, మల్లేశ్వరి , సునీల్ కుమార్ , శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల 20వ వార్డు భీమావారి పాలెంలో వేగంగా సుపరిపాలనలో తొలి అడుగు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 19:**

కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకొని అభివృద్ధిలో మేమున్నామంటూ గడపగడపకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ఆదేశానుసారం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం పిలుపు మేరకు బాపట్ల 20వ వార్డు భీమవారిపాలెంలో తెలుగుదేశం పార్టీ సాధికారక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ వార్డు సమస్యలను తెలుసుకుంటూ సమస్యలపై తక్షణం స్పందిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమం దిగ్విజయంగా నడుపుతున్న సాధికారిక కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జిట్టా శ్రీనివాసరావు, దేగల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అందెల మల్లేశ్వరరావు మల్లి కావటి బాజీ సత్యేంద్ర కుమార్, కోళ్ళపూడి సీతారామాంజనేయ ప్రసాద్ బుల్లిబాబ పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను ఆకట్టుకునే విధంగా టీచర్లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 19:**

శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని విస్తరణ శిక్షణా కేంద్రంలో అంగన్వాడి టీచర్ల శిక్షణ తరగతులను ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా నుండి సోదన శిక్షణా బృందం గౌరవ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బాపట్లలోని అంగన్వాడీ టీచర్లకు 4 బ్యాచ్లవారీగా రెండు రోజులు పాటు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులలో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు పాఠాలను బోధించే క్రమంలో, పిల్లల యొక్క శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే విధంగా పిల్లలను పాఠ శాలకు ఆకర్షితులు అయ్యే విధంగా ఆటపాటలతో పిల్లలకు ఏ విధంగా పాఠాలు చెప్పాలో ఈ విషయమై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ టీచర్లు కేంద్రాలకు వచ్చే పిల్లలను సొంత బిడ్డల వలె చూడాలని, వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని ఆయన టీచర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, సిడిపిఓ లక్ష్మీపార్వతి, అంగన్వాడీ టీచర్లు, సోధన శిక్షణా బృందం తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి




**భట్టిప్రోలు, పెన్ పవర్ జులై 19:**

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్ మయి చెన్నయ్య ఆధ్వర్యంలో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. శనివారం జరిగిన ఈ ర్యాలీలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తమన్న మల్లికార్జున ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు మరియు ఉపాధ్యాయులు కార్యాలయ కార్య నిర్వహణ అధికారి నాయక్,సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

**వేటపాలెం,పెన్ పవర్, జులై 19**

వేటపాలెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రతినెల మూడో శనివారం పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా నో ప్లాస్టిక్ యూజ్ దినముగా ప్రభుత్వం ప్రకటించింది. జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థుల చేత స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ, మానవహారం నిర్వహించారు. సింగిల్ ప్లాస్టిక్ యూస్ వల్ల అనర్థాలు గురించి విద్యార్థులకు పంచాయతీ కార్యదర్శి బి సురేంద్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పామర్రు లో మేరా యువభారత్ ఆధ్వర్యంలోవరల్డ్ సిల్క్ కార్యక్రమం





**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 19**



కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వశాఖ శాఖ మేరా యువభారత్ మైభారత్ కృష్ణ జిల్లా స్కిల్ డెవలప్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వరల్డ్ యూత్ స్కిల్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేరా యవ భారత్ మై భారత్ ప్రతి ఒక్కరూ మైభారత్ పోర్టల్ రిజిస్టర్ కావాలని తద్వారా అనేక కార్యక్రమాలను మై భారత్ పోర్టల్ ద్వారా నేర్చుకోవాలని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మరియు వెబ్ డిజైన్ యాప్ డెవలప్మెంట్ వంటి అనేక అంశాలను జోడించి యువతకు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమనికి పామర్రు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వి. రజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అనేక ఏఐ ఆధారిత కోర్సులను విద్యార్థులకు యువతకు అందించడం జరుగుతుందని ప్రముఖ ఎక్స్పర్ట్స్ తో ఎప్పటికప్పుడు వారికి ఎక్స్పీరియన్స్ లెర్నింగ్ ఇవ్వడం ద్వారా వారు జీవితంలో మంచి అవకాశాలు పొందుతారని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎస్సై, ఎచ్.మ్ సిస్టర్. వలస సెబస్టాన్. స్టాప్ ప్రసిడెంట్. శ్రీనివాసరావు. ఆకూరి శ్వేతా.తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ వంతులైనా విద్యార్థిని లకు సర్టిఫికెట్స్ ను అందజేశారు.

# మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్సిపి పట్టణాధ్యక్షులు షేక్ దరియావలి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 19:**

చిలకలూరిపేట: మాజీ మంత్రి విడుదల రజనీకారి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు షేక్ దరియా వలి మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం తమ పార్టీ రాష్ట్ర కార్యశ్రమంలో భాగంగా నియోజకవర్గంలో మాజీమంత్రి విడుదల రజిని ఆధ్వర్యంలో "బాబు షూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ గౌతమరెడ్డి, మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, మాజీమంత్రి విడుదల రజిని ప్రసంగించారని షేక్ దరియావలి పేర్కొన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంపై తమ పార్టీ నాయకులు చేసిన ప్రసంగాల్లో అబద్ధాలు ఏమీ లేవని, అన్ని నిజాలే మాట్లాడారని ఆయన స్పష్టం చేశారు. ఈ నియోజకవర్గంలో రజిని ఐదు సంవత్సరాల పరిపాలనలో ఏమి చేశారో, ప్రస్తుతం అధికారంలో ఉన్న తమ ప్రభుత్వం కార్యకర్తలు, నాయకుల కోసం ఏమి చేస్తుందో వివరించడం జరిగిందని షేక్ దరియావలి తెలిపారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు, వారు ఎన్నికల్లో గెలిచిన విధానం, మరియు గెలిచిన తర్వాత ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారనే దాని గురించి కూడా తమ నాయకులు మాట్లాడారని ఆయన అన్నారు. టీడీపీ నాయకులు తమ స్థాయిని మరిచి వ్యక్తిగత దూషణలకు దిగడంపై షేక్ దరియావలి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక మహిళా నాయకురాలిపై అనుచిత భాష వాడటం వారి విజ్ఞతను తెలియజేస్తుంద విమర్శించారు. పత్రికా సమావేశాలు ప్రజలందరూ చూస్తారని, సభ్య సమాజం ఇటువంటి వ్యాఖ్యలను అంగీకరించదని ఆయన అన్నారు.రజిని మంత్రిగా ఉన్నప్పుడు 100 పడకల ఆసుపత్రిని క్యాబినెట్లో ఆమోదింపజేసి, సీఎంవో కార్యాలయంలో అనేకసార్లు తిరిగి నియోజకవర్గంలో ఆసుపత్రిని తీసుకువచ్చారని ఆమె చెప్పిన మాటల్లో అబద్ధం ఏముందని షేక్ దరియావలి ప్రశ్నించారు. ఈ నియోజకవర్గ ప్రజలందరికీ ఆసుపత్రిని ఎవరు తీసుకువచ్చారో తెలుసని, జీవో కాపీ చూపించి పత్తిపాటి పుల్లారావు తీసుకువచ్చారని చెప్పడం సరికాదని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో తాను హాస్పిటల్ శంకుస్థాపన చేశారని, జీవోలు తెచ్చారని, కొంత పని కూడా జరిగిందని అన్నారు. అయితే, అది ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టడానికి హడావుడిగా చేసిన పనులు అని విమర్శించారు.రజినమ్మ గెలిచిన తర్వాత, క్యాబినెట్లో చర్చించి, ఆసుపత్రిని వాగు పక్కనే ఉంచాలా లేదా అనే పరిశీలన చేసి, దాని ఎత్తును పెంచి, ప్లాన్ను మార్చి, %%10 కోట్లు తీసుకొచ్చి, తమ ప్రభుత్వ హయాంలో ఆసుపత్రి నిర్మాణం జరిగిందని తెలిపారు. అలాగే, ఆసుపత్రికి అవసరమైన పరికరాల కోసం మరో %%2 కోట్లు ఖర్చు చేసి, పరికరాలను కూడా మేడం తీసుకొచ్చారని పేర్కొన్నారు. ప్రహరీ గోడ కోసం నిన్న మళ్ళీ శంకుస్థాపన చేశారని, అయితే మేడం 2023లోనే జీవో తీసుకొచ్చి, టెండర్లు పిలిచి, హాస్పిటల్ పక్కనే వాగు ఉండటం వల్ల ప్రహరీ గోడ అవసరమని గుర్తించి, దాని కోసం మళ్ళీ టెండర్లు పిలిచి, జీవో తెచ్చి శంకుస్థాపన చేశారని వివరించారు. ఇదే విషయాన్ని నిన్న మళ్ళీ శంకుస్థాపన చేసి, టెండర్లు పిలవడం ప్రజలందరికీ తెలిసిన విషయమేనని అన్నారు. హైవే గురించి మాట్లాడుతూ, అది తమ ప్రభుత్వ హయాంలోనే తీసుకొచ్చామని చెప్తున్నారని, అయితే హైవే బైపాస్ నిర్మాణం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని, కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుందని, బైపాస్ నిర్మాణానికి వారే ఇచ్చేస్తారని తెలిపారు. గత ప్రభుత్వంలో శంకుస్థాపన చేసి వదిలిపెట్టారని, ఆ తర్వాత బైపాస్ నిర్మాణానికి రైతులు పొలాలు ఇస్తారని, ఆ పొలాలకు నష్టపరిహారంగా రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడం అందరికీ తెలిసిన విషయమేనని అన్నారు. ఆ నష్టపరిహారం %%250 కోట్లు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చిందని తెలిపారు. గెలుపు, ఓటములు సహజమని, ఈరోజు వారికి కాలం ఉండి గెలిచారని, కానీ ఒక సమయం వస్తుందని, ఆ సమయంలో ప్రజలను మెచ్చే విధంగా పాలన అందిస్తే మంచి నాయకులు అవుతారని సూచించారు. అలా కాకుండా ఇటువంటి పనులు చేస్తే ఎవరూ హర్షించరని, రానున్న రోజుల్లో తమకు కూడా తప్పకుండా సమయం వస్తుందని, కాబట్టి ఇటువంటి చర్యలు మానుకోవాలని తెలియజేశారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించిన పోలీసులు అధికారులు మరియు సిబ్బంది

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 19**

పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు, ప్రతి మూడవ శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు పోలీసు అధికారులు సిబ్బంది కలిసి శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లోపల, ఆవరణలలోనూ



పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఐపీఎస్ పోలీసు అధికారులకు, సిబ్బంది కి సూచించారు. పోలీసు ప్రధాన కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఏ,ఆర్ డిఎస్పీ మహాత్మా గాంధీ రెడ్డి, వెల్ఫేర్ ఆర్.ఐ ఎల్. గోపీనాథ్ మరియు ఏ.ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూరు శాతం విద్యార్థులు పాఠశాలలో నమోదు అయి ఉండాలి




**పెన్ పవర్ బ్యూరో బాబు జులై 18**

నూరి శాతం బడి ఈడు గల పిల్లలను పాఠశాలలో నమోదు అయి ఉండాలని కర్లపాలెం మండల విద్యాశాఖ అధికారి టు ఎన్ విజయ శ్రీ అన్నారు. 2025 ౼26 విద్యాసంవత్సరానికి క్లస్టర్ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక, సాంకేతిక విద్యను అందించి మంచి క్రమశిక్షణ గల విద్యార్థులుగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు.

మీ సమావేశంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వేణుమాధవ్, విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు,, వై వి నారాయణ, పి వెంకట్రావు. బి వెంకటేశ్వర్లు, జి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛత వైపు ఒక అడుగు వేద్దాం.




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 18:**

స్వచ్ఛత వైపు ఒక అడుగు వేద్దామని కర్లపాలెం ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. మూడవ శనివారం పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం వంటి వాటిపై మండల స్థాయిలో కర్లపాలెం ఉన్నత పాఠశాల నుండి విద్యార్థుల చేత ర్యాలీతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ షాకీర్ పాషా మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం మానవాళికి ముప్పు అన్నారు. అనంతరం అందరూ స్వచ్ఛ్ ఆంధ్ర వైపు అడుగు వేద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, ఈవోపీఆర్డి, శ్రీనివాసరావు అయినంపూడి, హెచ్ఎం విజయశ్రీ, జి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు , ఫ్రాన్సిస్, సంతోష్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులు నగర పాలక సంస్థ జారీ చేసే గుర్తింపు కార్డు కలిగి ఉండాలి, కమిషనర్ పులి శ్రీనివాసులు.

**పెన్ పవర్, గుంటూరు, జులై.19**



గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో వీధి వ్యాపారులు ప్రతి ఒక్కరు నగర పాలక సంస్థ జారీ చేసే గుర్తింపు కార్డు కలిగి ఉండాలని, గుర్తింపు కార్డు లేనిచో వీధి వ్యాపారానికి అనుమతించబడదని, ఆఖరి అవకాశంగా నూతన గుర్తింపు కార్డ్ ల దరఖాస్తుల స్వీకరణకు ఆదివారం నుండి ఈ నెల 25 వరకు నగర నగర పాలక సంస్థ ప్రధాన మరియు సర్కిల్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, గుర్తింపు కార్డు లేనివారు నిర్దేశిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో ఇప్పటికే గుర్తింపు కార్డుల సర్వే నగర పాలక సంస్థ నిర్వహించిందని, వీధి వ్యాపారాలు నిర్వహించు వ్యాపార సముదాయాల వద్దకు మెప్మా మరియు సచివాలయ సిబ్బంది వచ్చి తప్పనిసరిగా సర్వే చేసి, యాప్ లో అప్ లోడ్ చేయాలని, ఆవిధంగా సర్వే కాని ప్రతి ఒక్క వీధి వ్యాపారి నగర పాలక సంస్థ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, నగర పాలక సంస్థ నుండి గుర్తింపు కార్డు పొందాలన్నారు. వీధి వ్యాపారులు అందరూ దరఖాస్తుతో పాటుగా వ్యక్తిగత ఫోటో (వ్యాపారం చేయుచున్న పాస్ పోర్ట్ ఫోటో), కుటుంబ సభ్యుల ఫోటో (14 సంవత్సరాలు మించిన వారు మాత్రమే), ఆధార్ కార్డు, పాస్పోర్ట్ ఫోటో, రేషన్ కార్డు, వోటర్ కార్డు, అర్జీదారుని ఫోన్ నెంబర్, బ్యాంకు ఎకౌంటు నకలు తదితర గుర్తింపు పత్రాలను జత పరిచాలన్నారు. కేటాయించిన గుర్తింపు కార్డ్ ల ప్రామాణికంతో వారు నిర్వహించే వ్యాపారాల మేరకు జిఎంసి ఏర్పాటు చేయనున్న వెండింగ్ జోన్లలో స్థల కేటాయింపు జరుగుతుందని తెలిపారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గా మారాలి

**జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెని క్రిస్టినా .**






**పెన్ పవర్, గుంటూరు, జులై.19**

జూలై 2025 మాసము యొక్క థీమ్ ప్లాస్టిక్ కాలుష్య ముగింపు. పై జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెని క్రిస్టినా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నేటి నుండి ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించి ఉన్నారు. శ్రీయుత ముఖ్య కార్యనిర్వహణాధికారి జిల్లా ప్రజా పరిషత్ గుంటూరు వారి యొక్క సందేశంలో కార్యాలయ సిబ్బంది ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ పై పూర్తి అవగాహన కల్పించి ఉన్నారు.

ఉద్యోగులలో అవగాహన కల్పించుట కొరకు ఐ టి సి వారి సహకారంతో క్లాత్ సంచులను జిల్లా పరిషత్ చైర్మన్ పంపిణీ చేసి వాటి వినియోగం గురించి తెలియజేసి ఉన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపముఖ్య కార్యనిర్వహణాధికారి మరియు అకౌంట్స్ అధికారి వారు కార్యాలయ ఏవోలు కార్యాలయ సిబ్బంది అందరూ పాలుపంచుకొని ప్లాస్టిక్ కాలుష్య ముగింపు పై అందరూ సిబ్బంది తో శ్రీయుత ముఖ్య కార్యనిర్వణాధికారి వారు ప్రతిజ్ఞ చేయించినారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని నిరవధిక సమ్మె




**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 19**

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని శాంతియుతంగా గత 7రోజులుగా సమ్మె కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నిరసన ర్యాలీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహం సమీపంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుండి నడిపిస్తున్న సిఐటియు నాయకులు సిలార్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తమ జీవన విధానాలు కష్టతరంగా మారుతున్నాయని, తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు ఇచ్చిన ప్రధాన డిమాండ్లు పరిశీలించి మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు తక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు. గత 7రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులపై ఒత్తిడులు, బెదిరింపులు ఆపాలని, ఒప్పందాధారిత ఉద్యోగులకు న్యాయమైన జీతాలు ఇవ్వాలని, ప్రస్తుత ప్రభుత్వం కార్మికుల పట్ల అవలంబిస్తున్న నిరంకుశ విధానాలను విరమించాలని తెలిపారు. ఇంజనీరింగ్ కార్మికుల కు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలో భాగస్వాములయ్యారు. తమ సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఉద్యమాన్ని విస్తరించేందుకు సన్నద్ధమని సీఐటీయూ నాయకులు హెచ్చరించారు. వేతనాలు పెంచు %--% జీవన భద్రత కల్పించు, కార్మికుల హక్కులు కాపాడు, అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ మరియు పారిశుధ్య కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే, ఈ సమ్మె మరింత ఉధృతమవుతుంది. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఇక సహించము అని హెచ్చరించారు. ఈ నిరసన ర్యాలీలో షేక్ అల్లాబక్షు, షేక్ గౌస్, శేఖర్, కిరణ్, సంగమేశ్వరరావు శాంతయ్య వెంకట్ మురళి, కే శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, నారాయణ, సింగ్, తదితర ఇంజనీరింగ్ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, పలువురు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# ‘ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి ముప్పు’




**చీరాల,పెన్ పవర్,జులై 19**

చీరాల మండలం జాండ్రపేటలో బీవీ %ఇ%బీఎన్ ఉన్నత పాఠశాల సహకారంతో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర దినోత్సవం నిర్వహించారు. చీరాల ఎంపీడీఓ శివన్నారాయణ ఆదేశాలతో దేవాంగపురి పంచాయతీ సెక్రెటరీ మండలపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జాండ్రపేట ఎస్ డబ్ల్యూపీసీ డంపింగ్ యార్డ్ ప్లాస్టిక్ వినియోగ దుష్ప్రభావాలను వివరించారు.


# ఐదేళ్లపాటు చీపురుతో ఊడ్చినట్టు శుభ్రంగా దోచేసి..

# ఇప్పుడు నీతిమంతులమంటే ప్రజలు నమ్ముతారా?

**లింగంగుంట్ల, కావూరు, కోమటినేనివారిపాలెం, గంగన్నపాలెంలో రూ.73లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధిపనులు ప్రారంభించి..శంఖుస్థాపన చేసిన ఎమెల్యే ప్రత్తిపాటి. మంత్రి వాసంశెట్టి సుభాష్... ఐ.ఏ.ఎస్ కృష్ణతేజ -ఐదేళ్లు వైసీపీ దొంగలముఠా రాష్ట్రాన్ని.. నియోజకవర్గాన్ని అడ్డగోలుగా దోచేసింది : ప్రత్తిపాటి**


**దిగజారిన వైసీపీ దొంగలు బరితెగించి ప్రజలకు అబద్ధాలు..అసత్యాలు చెబుతున్నారు : ప్రత్తిపాటి -దేశానికి తామే స్వాతంత్ర్యం తెచ్చామనేలా విషప్రచారం చేస్తున్నారు : ప్రత్తిపాటి**








**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 19:**



ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని.. నియోజకవర్గాన్ని అడ్డగోలుగా దోచుకున్న దొంగలు తమపై... కూటమిప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ ప్రజల్ని ఇంకా నమ్మించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని, దేశానికి తామే స్వాతంత్ర్యం తెచ్చామని చెప్పుకునే దుస్థితికి వైసీపీ దొంగలు దిగజారారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా మాజీమంత్రి ప్రత్తిపాటి.. మంత్రి వాసంశెట్టి సుభాష్, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజలతో కలిసి చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో రూ.30లక్షల ఆర్.డబ్ల్యూ.ఎస్ నిధులతో పునరుద్ధరించిన తాగునీటి ప్లాంట్ ను ప్రారంభించి విలేకరులతో మాట్లాడారు. అనంతరం మంత్రి సుభాష్.. ఎమ్మెల్యే ప్రత్తిపాటి కావూరు, కోమటినేనివారిపాలెం, గంగన్నపాలెం గ్రామాల్లో రూ.30లక్షలతో నిర్మించే సీసీరోడ్లు, రూ.10లక్షలతో వేయనున్న గ్రావెల్ రోడ్ల పనులకు శంఖుస్థాపన చేశారు. కోమిటినేనివారిపాలెం ప్రభుత్వ పాఠశాలలో రూ.3లక్షలతో ఏర్పాటుచేసిన తాగునీటి ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే.. మంత్రి ఇరువురూ ఉత్సాహంగా గ్రామాల్లో తిరుగుతూ ప్రభుత్వ పనితీరు, పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్ని కష్టాలున్నా.. ఆర్థిక సమస్యలున్నా అన్నింటినీ పట్టుదలతో అధిగమిస్తూ, ప్రజలకోసం పనిచేస్తుండటాన్ని వైసీపీనేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. నిన్న దొంగలముఠా అంతా చిలకలూరిపేటకు వచ్చి పచ్చి అబద్ధాలాడిందని, చివరకు ప్రజల్ని నమ్మించడానికి నోటికొచ్చినట్టు మాట్లాడారన్నారు.

**ప్రజల సంతోషాన్ని ఓర్వలేకే వైసీపీ దొంగలు విషప్రచారం చేస్తున్నారు**

ఐదేళ్లపాటు నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని చీపురుతో ఊడ్చినట్టు వైసీపీనేతలు దోచేశారని, వారి దోపిడీ దెబ్బకు ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా, ఎన్నడూ లేనంత మెజారిటీతో టీడీపీని గెలిపించినా వారికి బుద్ధి రాలేదని ప్రత్తిపాటి మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు తరిమికొడితే గుంటూరుకు వెళ్లిన దొంగలు..అక్కడ ఛీ కొట్టించుకొని మరలా సిగ్గులేకుండా చిలకలూరిపేటకు వచ్చి నీతిమంతుల్లా మాట్లాడుతున్నారన్నారు. దుర్మార్గపాలన నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే సంతోషంగా ఉండటాన్ని చూసి ఓర్వలేకనే వైసీపీ దొంగలు విషప్రచారం చేస్తున్నారన్నారు. తననో... ప్రభుత్వాన్నో.. ముఖ్యమంత్రినో విమర్శించకపోతే ఆ దొంగలకు నిద్ర పట్టదన్న ప్రత్తిపాటి.. ప్రజలు ఉమ్మేస్తున్నా వారి వైఖరి మారడంలేదన్నారు.

**సొంతపార్టీ వారే ఈ దొంగలు మాకొద్దని మొత్తుకుంటున్నారు..**

సొంతపార్టీ వారే ఈ దొంగలు మాకొద్దని మొత్తుకుంటున్నారని, తప్పులు, మోసాలు చేసిన ఆ దొంగలపై ఆ పార్టీ కార్యకర్తలే కేసులు పెట్టినా..కోర్టులను ఆశ్రయించినా వారి బుద్ధి మారలేదన్నారు. ఒకసారి మాయమాటలు చెప్పిన దొంగల్ని చిలకలూరిపేట ప్రజలు నమ్మారని, మరోసారి వారిని ఆదరించడానికి ఎవరూ సిద్ధంగా లేరని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఐదేళ్లపాటు చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ నియోజకవర్గాల్ని అప్పనంగా దోచుకున్న వారంతా ఇక్కడి ప్రజల్లో విషబీజాలు నాటే ప్రయత్నం చేశారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు.

**గ్రామస్తుల ఐక్యతను అభినందిస్తున్నాను : కృష్ణతేజ**

మూడు గ్రామాల ప్రజలు ఒకేతాటిపై నిలిచి తాగునీటి ప్లాంట్ పునరుద్ధరణలో భాగస్వాములయ్యారని, వారి ఐక్యతను అభినందిస్తున్నానని పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ తెలిపారు. తాగునీటి సమస్య గురించి గతంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి గారు తనకు చెప్పిన వెంటనే ప్రభుత్వంతో సంప్రదించి... పరిష్కారం దిశగా చొరవ చూపడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్య పరిష్కారానికి ఎల్లప్పుడూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని కృష్ణతేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, కందుల రమణ, గట్టినేని విజయ్ సాయి, గంగా శ్రీనివాసరావు, అరెకట్ల కోటేశ్వరరావు, కోడె హనుమంతరావు, రెడ్డయ్య, తుబాటి కిషోర్, తుబాటి ప్రసాద్, మస్తాన్, సురేష్, బొప్పుడి చంద్ర, వెంకట ప్రసాద్, కోడె మణి, నాయుడు రమేష్, మద్దాలి వెంకట స్వామి, హరిప్రసాద్, కేతినేని శ్రీను, నాయుడు చిన్న, మన్నవ శివయ్య, దేవదానం, మాలంపాటి ఉమా, సామినేని వెంకటేశ్వర్లు, మామిళ్లపల్లి చందు, గట్టినేని రమేష్, గట్టుని సుమంత్ గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# “ప్లాస్టిక్ వాడకం తగ్గించండి, భూమిని కాపాడండి”

**డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో “ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్” కార్యక్రమం**




37,38

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 18:**

ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎన్. వినోద మరియు డాక్టర్ ఈ గౌతమి ఆధ్వర్యంలో ‘ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్‘ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ పొల్యూషన్ గురించి అవగాహనా ర్యాలీ కళాశాల నుండి సాయి ప్యాలెస్ వరకు నిర్వహించారు, “ప్లాస్టిక్ నిర్మూలన, మనందరి బాధ్యత”, “ప్లాస్టిక్ వద్దు, పర్యావరణాన్ని కాపాడుకుందాం”, “ప్లాస్టిక్ వాడకం తగ్గించండి, భూమిని కాపాడండి”, “ప్లాస్టిక్ విముక్తి, ఆరోగ్యకరమైన భవిష్యత్తు” మొదలగు నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ప్లాస్టిక్ వాడకం వలన జరిగే నష్టాలను ప్లకార్డులు రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ ‘ప్లాస్టిక్ పొల్యూషన్‘ కార్యక్రమం గురించి మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి వ్యక్తిగత చర్యలు, కార్పొరేట్ బాధ్యత మరియు ప్రభుత్వ విధానాలతో కూడిన బహుముఖ విధానం అవసరం. ఇందులో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పునర్వినియోగం, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం మరియు వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను మెరుగుపరచడం ఉన్నాయి. అంతిమంగా, ఈ ప్రపంచ సమస్యను పరిష్కరించడంలో గణనీయమైన పురోగతిని సాధించడానికి సమిష్టి చర్య మరియు అంతర్జాతీయ సహకారం చాలా అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ విద్యార్థులు కళాశాల ఆవరణలో పునర్వినియోగ ప్లాస్టిక్ వస్తువులు సేకరించడం జరిగింది. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎన్. వినోద మరియు డాక్టర్ ఈ గౌతమి నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీచింగ్ అసోసియేట్ డాక్టర్ ఎస్. వినోద్ బాబ్జి వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ వై. ఫణీంద్ర కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ విద్యార్థులు, తదితర బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నందివెలుగు బ్రిడ్జ్‌కి అబ్దుల్ కలాం పేరు ఖరారు -మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



**పెన్ పవర్, గుంటూరు, జులై.19.**

ఈ బ్రిడ్జ్ కేవలం కనెక్టివిటీకి కాదు. గుంటూరు అభివృద్ధికి పునాది. ప్రజల నమ్మకానికి, నాయకుల పట్టుదలకు నిలువెత్తు నిదర్శనం. అలాంటి ఈ ఆర్ఓబికి ప్రజల నుంచి ఎనలేని మన్ననలు గౌరవం పొందిన కలాం పేరు మీద అబ్దుల్ కలాం నంది వెలుగు బ్రిడ్జ్”గా కృతనిశ్చయంతో నామకరణం చేస్తున్నాం.” అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 2014లోనే రూ.31 కోట్లతో బ్రిడ్జ్‌కు టిడిపి ప్రభుత్వం అనుమతి ఇచ్చినా, రాష్ట్ర వాటాలో రూ.8 కోట్లు ఇవ్వకపోవడంతో అప్పటి వైసీపీ ప్రభుత్వంలో ఈ నిర్మాణం పూర్తిగా ఆగిపోయింది. ఎంపీగా బాధ్యత తీసుకున్న తర్వాత నేను ప్రతి వారం రాష్ట్ర అధికారులతో సమీక్షలు నిర్వహించాం. పాత కాంట్రాక్టర్‌కు రూ.10 కోట్లు చెల్లించడంతో పాటు, కొత్త ఎస్టిమేట్లను కేంద్రానికి సమర్పించాం. సాధారణంగా 2 సంవత్సరాలు పట్టే టెండర్ ప్రక్రియను కేవలం 6 నెలల్లోనే పూర్తి చేయగలిగాం. ఇది మన ప్రభుత్వపు వేగవంతమైన పనితనానికి ఉదాహరణ. ఇప్పటివరకు 50:50 మోడల్‌తో కేంద్రం, రాష్ట్రం కలిసి ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాయి. కానీ రాష్ట్రం చెల్లించలేకపోయినప్పటికీ, కేంద్రాన్ని ఒప్పించి పూర్తి నిధులు పొందగలిగాం. ఈ బ్రిడ్జ్ పూర్తయిన తర్వాత, రైల్వే అడ్డంకులు తొలగి, పట్టణ ట్రాఫిక్‌కు చాలా ఉపశమనం కలుగుతుంది. గుంటూరుకు ఇన్నర్ రింగ్ రోడ్, మంగళగిరి ఎయిమ్స్ కు తాగునీటి పథకాల మాదిరిగా ఇది కూడా ప్రజల కోసం చేస్తున్న మరో నిస్వార్థ ప్రయత్నం. కేంద్రంలో ఉన్నప్పటికీ, గుంటూరుకు ప్రత్యేక మమకారంతో ప్రతి చిన్న అంశాన్ని ఫాలోఅప్ చేస్తున్నాను. గుంటూరు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా %--% అభివృద్ధికి అనువైన చర్యలు తీసుకుంటున్నాం. నసీర్ , ఇతర నాయకులు, ప్రజాప్రతినిధులు తీసుకున్న శ్రద్ధ, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌కి నేను రుణపడి ఉంటాను. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులకు, మిత్రులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ గారి కామెంట్స్ ఐదు సంవత్సరాలుగా నిలిచిన బ్రిడ్జ్ పనులకు తిరిగి ప్రారంభించిన కూటమి ప్రభుత్వం పాత ప్రభుత్వ హయాంలో ఒక్క ఇటుక కూడా పెట్టని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలి ఎంపీగా పెమ్మసాని బాధ్యత తీసుకున్న వెంటనే చర్యలకు నాంది కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చొరవతో జూలై 25న డీపీఆర్ సిద్ధం రోజూ వేలాది మంది ఎదుర్కొంటున్న ట్రాఫిక్ బాధలకు శాశ్వత పరిష్కార మార్గం వెంటనే రీ%--%ఎస్టిమేషన్, నిధుల మంజూరు జరిపించిన కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు కేంద్ర మంత్రి, ఎంపీ డా. పెమ్మసాని కి ఈ ప్రాజెక్టుకు నిధులు తీసుకురావడంలో ప్రాముఖ్యత ఈ ఆర్ఓబీ ప్రాజెక్ట్ కోసం గతంలో టీడీపీ%--%జనసేన కూటమి నిరంతర పోరాటం 6%--%8 నెలల్లో బ్రిడ్జ్ పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులు వేగంగా ప్రారంభం.

# రైతుల కష్టాలను తీర్చలేని కూటమి ప్రభుత్వం-అశోక్ బాబు విమర్శ.



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 19**

రైతుల కష్టాలను తీర్చలేని కూటమి ప్రభుత్వం సుపరిపాలన కార్యక్రమాలను జరుపుకోవడం విడ్డూరంగా ఉందని వేమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు ఆరోపించారు. శనివారం వైసీపీ బృందంతో కలిసి కనగాల అప్ ల్యాండ్ మురుగు కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది రైతులు వరి నాట్లు పూర్తి చేసుకున్న అనంతరం కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు మునిగిపోయి మురుగునీరు బయటకు వెళ్లే ప్రధాన మురుగు కాలువ పూడిపోయి గుర్రపు డెక్కతో నిండిపోవడంతో నెలలు తరబడి నీరు నిలబడి బయటకు వెళ్లే మార్గం లేక పంట పొలాలు పూర్తిగా దెబ్బ తిన్నాయన్నారు. భట్టిప్రోలు లోని చావలి రోడ్డులో ప్రారంభమైన ఈ మురుగు కాలువ కనగాల మీదుగా గూడవల్లి వద్ద గంగోలులో కలుస్తుందన్నారు. వేలాది ఎకరాల పంట భూములలోని మురుగునీరును తరలించుకు వెళ్లే ఈ కాలువ పూర్తిగా గుర్రపు డెక్క తో నిండిపోయి పెద్ద పెద్ద చెట్లు కాలువలోకి విరిగిపడిపోయి నీరు బయటకు వెళ్లే మార్గం లేక పూర్తిగా పాడైపోయిందన్నారు. రైతుల పంట దక్కించుకోవడానికి అత్యంత ప్రధానమైన ఈ మురుగు కాలువ పట్ల కూటమి ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు .ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు వెద పద్ధతిని సాగు చేసుకుంటున్నారని దానికి కూడా నీటిని నింపుకునేందుకు ఇప్పటికే పూర్తి చేయవలసిన వంతెనలు ,కాలువల అభివృద్ధి ఆలస్యం కారణంగా రైతులు సాగులో జాప్యం జరుగుతుందన్నారు. గత ఏడాది అనుభవాలను కూడా ప్రభుత్వం పరిగణలోనికి తీసుకోకుండా అత్యంత ప్రధానమైన మురుగు కాలువను టెండర్ల పేరుతో కాలయాపన చేస్తూ సీజన్ ప్రారంభమైనప్పటికీ కాలువను పట్టించుకోకపోవడం పట్ల ఆయన అసహన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను ఏ ఒక్కటీ నెరవేర్చకుండా సుపరిపాలన పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఇ ప్పటికైనా రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకొని పాలకులు, అధికారులు రైతులకు అవసరమైన మురుగు కాలువల పూడికతీత గుర్రపు డెక్క తొలగింపు వంటి కార్యక్రమాలను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.మరో వారం రోజుల్లోగా ఈ కాలువ పూర్తి చేయకపోతే నియోజకవర్గ స్థాయిలో రైతులను సమాయత్తం చేసి ఆందోళన చేపడుతామని అశోక్ బాబు హెచ్చరించారు. ఈయన వెంట పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.